# శ్రీరస్తు కాంటెస్ట్

## లక్కీ కూపన్ - 1

పేరు:

వయస్సు :

చిరునామా :

ఫోన్:

ఈ-మెయిల్ :

సంతకం:

ప్రశ్న:

THED MEDIA
Flat No. 104, Sai Kesava Homes
Jaya Prakash Nagar, Yellareddyguda, Hyderabad-64
Tel: 040-23358444

## శ్రీరస్తు పాఠకులకు
# నజరానా!

### అడగండి..గెలవండి వెయ్యి రూపాయలు!!

శ్రీరస్తు పాఠకులకు ఒక పోటీ ఏర్పాటు చేశాం.
ఈ పోటీలో విజేతకు వెయ్యి రూపాయల పారితోషికం అందజేయాలని నిర్ణయించాం.
ఈ పోటీలో విజేతగా నిలవడానికి మీరు పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. వివాహానికి సంబంధించి మీరు ఏదైనా ఒక ప్రశ్న రాయండి. మీరు రాసిన ప్రశ్నలలో ఉత్తమ ప్రశ్నకు వెయ్యిరూపాయల బహుమతి లభిస్తుంది.
ప్రశ్న పంపాలనుకునే పాఠకులు పైన ఇచ్చిన కూపన్‌ని పూర్తి చేసి మాకు పంపించండి. ఒకరు ఎన్ని కూపన్లను పంపించినా అభ్యంతరం లేదు. శ్రీరస్తు లోగోతో ఉన్న కూపన్‌ను డేట్‌లైన్‌తో సహా కత్తిరించి మాకు పంపించాలి.
అలా పంపిన కూపన్లను వనజారావు క్విక్ మేరేజెస్ బ్యూరో అధినేత్రి శ్రీమతి వనజారావు పరిశీలించి ఉత్తమ ప్రశ్నను ఎంపిక చేసి సమాధానమిస్తారు.
పూర్తిచేసిన కూపన్‌ను మాకు వెంటనే పంపించండి.

# సిగ్గే... సింగారం!!!



సిగ్గు... అనగానే మనకు చటుక్కున గుర్తొచ్చేది రుక్మిణీ దేవి. పెళ్ళి దుస్తులతో - నుదుట కళ్యాణ తిలకంతో - అరవోడ్పుకనులతో - నును సిగ్గులతో మొగ్గలా ముడుచుకుపోతూ... ఆమెను ఎత్తుకుని రథంపై వెళ్తున్న శ్రీకృష్ణుని గుండెలపై తన్మయత్వంగా తలను వాల్చిన అందాల భరిణె రుక్మిణీదేవి - మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తుంది.

నిజమే! సిగ్గు సింగారమే కాదు... బంగారం... పెట్టని ఆభరణం..."

కానీ! ఇది పాతకాలం మాటగా నిలిచిపోతుందేమో! రాన్రానూ!

'మగాళ్ళతో సమానంగా జీన్ ఫ్యాంట్, టీ-షర్ట్ ధరించి జాబ్ చేస్తున్న అమ్మాయిలు సిగ్గు, బిడియం, మృదు స్వభావం... ఇలాంటి వన్నీ తప్పని సరిగా వదిలిపెట్టక తప్పడం లేదు.

అయితే... కొన్ని సందర్భాలలో... అంటే... పెళ్ళి చూపుల్లోనూ.. వరుడు - వధువు కాలి బొటనవ్రేలిని అతని కాలి వ్రేలితో మూడుసార్లు సున్నితంగా నొక్కుతూంటే... సూత్రధారణ సమయంలో - అతని చేతివ్రేళ్ళ కొసలు అమ్మాయి మెడపై స్పృశిస్తూ సన్నాయి వాద్యంతో సరిగమలు పాడుతూంటే... ఇక చెప్పకనే ముంచుకొస్తుంది సిగ్గు.

మొగ్గలా ముడుచుకు పోతుందా కన్నె సోయగం.. విపరీతమైన స్పందనతో...

అలనాడు.. శ్రీరామచంద్రుడు... శివధనుస్సును విరిచినపుడు... క్రిక్కిరిసిన రాజులతో - కరతాళ ధ్వనులతో మారుమ్రోగుతున్నప్పుడు - ముగ్ధ మనోహర రూపసియైన - సీత సుకుమారంగా... వంచిన తలను ఎత్తకుండానే ఆమె విశాల నయనాలతో - అతి మెల్ల మెల్లగా.. కనులను మాత్రమే కదిలిస్తూ... ఆజానుబాహుడు, నీలమేఘశ్యాముడు, రూపవంతుడైన రాముడికేసి చూసిన మరుక్షణం...

ఆమె బుగ్గలు... మందార మొగ్గలై విరిసిల్లి... విరాజిల్లడంతో - ఆ సభా ప్రాంగణమంతా కెంపు వర్ణంతో తళుక్కున మెరిసిందట : ఒక్కసారిగా!!

నిజమే సిగ్గు..! అనేది ఆడజన్మకు ఒక గొప్ప యెస్సెట్! అది మంచి లక్షణం కూడా!

అందుకే.. పెళ్ళి, పేరంటం... ఇలాంటి సమయం... సందర్భం వచ్చినపుడు - మరచిపోకండి... సిగ్గు పడటం...!!!

- వనజారావు